సివిల్స్‌లో చెన్నూరు యువకునికి 151వ ర్యాంకు

ర్యాంకు సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర-చెన్నూరు: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (సివిల్స్) ఫలితాల్లో చెన్నూరు గ్రామానికి చెందిన నేలటూరు శ్రీకాంత్‌రెడ్డికి 151వ ర్యాంకు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మొదటి రెండవ ప్రయత్నంలో ప్రిలిమ్స్, మెయిన్స్‌పాసై ఇంటర్వ్యూ వరకు వెళ్లినా ఎంపిక కాలేక వెనుదిరిగాడు. అయినా తన ప్రయత్నాన్ని వదలకుండా గట్టి పట్టుదలతో చదివి సివిల్స్‌లో 151వ ర్యాంకు సాధించాడు. తండ్రి వ్యవసాయ కుటుంబానికి చెందిన నేలటూరు సుబ్బారెడ్డి (చంటి) కాగా తన కుమారుడిని చిన్నప్పటి నుండే మంచి విద్యాబుద్ధులు నేర్పించడం వలన ఉన్నత స్థాయికి చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సివిల్స్‌లో మంచి



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 23 ఏప్రిల్ 2025 — 8 పేజీలు

దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

- జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు.

2 లో

ప్రాణాలతో చెలగాటం

- సిమెంట్ ధూళి కాలుష్యంతో ప్రాణాంతక వ్యాధులు
- ఆందోళనలో ప్రజలు
- పట్టించుకోని యాజమాన్యాలు
- కనిపించని సీఎస్ఆర్ నిధులు

ఈ ప్రాంతంలోని సిమెంటు కర్మాగారాల ద్వారా వెలువడుతున్న ధూళి కారణంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్న వైనంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. కర్మాగారాల నుండి నిరంతరం వెలువడుతున్న ధూళి కారణంగా చాలా మంది శ్వాసకోస, చర్మ సంబంధిత వ్యాధులతో పాటు గుండె జబ్బులకు గురవుతున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. సదరు రోగులు ఆసుపత్రులను సందర్శించిన సమయాల్లో ధూళి కారణంగా ఈ వ్యాధులు సోకినట్లు వైద్యులు చెబుతుండడం గమనార్హం. ఇటీవలి కాలంలో సిమెంటు కర్మాగారాల నుండి యధేచ్ఛగా ధూళి వెదజల్లబడుతోంది. యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. ఎర్రగుంట్ల మండల పరిధిలో మూడు సిమెంటు కర్మాగారాలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాలపై పెను ప్రభావం చూపే ధూళి నియంత్రణకు అవసరమైన చర్యలపై యాజమాన్యాలు శ్రద్ధ చూపకపోవడం అత్యంత దుర్మార్గమని ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ధూళి కారణంగా వ్యాధులు ప్రబలుతున్నప్పటికీ పట్టించుకోని వైనంపై బాధిత ప్రాంతాల ప్రజల పక్షాన న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో పలువురు ఉన్నట్లు సమాచారం. పారిశ్రామిక ప్రాంతంగా ఈ ప్రాంతం గుర్తింపు పొందిన విషయం అందరికీ తెలిసిందే. సిమెంటు పరిశ్రమల స్థాపన కోసం రైతులు తమ వ్యవసాయ భూములను అప్పగించారు. పరిశ్రమల కారణంగా వాతావరణం కలుషితమై వ్యాధులు సంక్రమిస్తున్నాయి.

2 లో

- విశాలాంధ్ర-యర్రగుంట్ల

భగ్గుమంటున్న భానుడు

- మండుతున్న ఎండలు.. అల్లాడుతున్న ప్రజలు
- ఉదయం 7 గంటల నుంచే ఉక్కపోత ప్రారంభం
- పట్టణాలలో పెరిగిన విద్యుత్ వినియోగం..
- మధ్యాహ్నం వేళల్లో నిర్మానుష్యంగా మారిన రోడ్లు

వేసవి మొదలు కావడంతో పట్టణ ప్రజలపై భానుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.ఉదయం 7 గంటల నుంచే భానుడు భగ.. భగమంటూ నిప్పుల వర్షం కురిపిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రోడ్లపై జనసంచారం లేకుండా పోయింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు గొడుగులు, టోపీల సహాయంతో తమ విధులకు హాజరవుతున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాజంపేట నియోజకవర్గంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతున్నాయని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెలలో మండుతున్న ఎండలతో ఒకవైపు జనం భయపడుతుంటే.. మరోవైపు మే నెలలో ఇంక ఎలా ఉంటాయో అంటూ ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు. - విశాలాంధ్ర-రాజంపేట

2 లో

సీపీఐ ఆధ్వర్యంలో లెనిన్ 155వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక సీపీఐ కార్యాలయంలో లెనిన్ 155వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రపంచ నాగరికత సమాజంలో శ్రామిక వర్గ నాయకత్వంలో రాజ్యాధికారాన్ని సాధించిన రష్యా కమ్యూనిస్టు పార్టీకి సారధ్యమయించి విప్లవాని విజయ విజయవంతం చేసిన లెనిన్ మహాశయుడి ఆలోచనలను కొనసాగించాలని తెలిపారు. ప్రపంచంలో శ్రామిక జనానికి నేడు పొందుతున్న అనేక చట్టపరమైన సౌకర్యాలకు విప్లవ కేంద్రమైన యు ఎస్ ఎస్ ఆర్ ప్రధానమైన కేంద్రంగా పనిచేసినదని గుర్తు చేశారు. ఈ మహా సైని ఆశయ సాధనలో భాగంగా భారతదేశంలో కూడా విప్లవాన్ని జయప్రదం చేయడానికి సిపిఐ కృషిని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాంబశివ, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రిసూరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్నద్ధతకు సమయమేదీ?

- డీఎస్సీ నియామకాలపై అభ్యర్థుల పెదవి విరుపు
- మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 6 నుంచి జూలై ఆరు వరకు పరీక్షలు
- సన్నద్ధతకు 45 రోజులే వ్యవధి
- ప్రిపరేషన్‌కు కనీసం 90 రోజులు అవసరమంటున్న సబ్జెక్టు నిపుణులు

ఏడేళ్ల అనంతరం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్ష లకు సన్నద్ధమయ్యేందుకు 45 రోజుల సమయం సరిపోదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. సబ్జెక్టు నిపుణులూ అదే విషయం చెబుతున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో

45 రోజులు సరిపోవు..

డీఎస్సీ కోసం వేల మంది వరకు అభ్యర్థులు ఎన్నాళ్ల నుంచో నిరీక్షిస్తున్నారు. వీరిలో చాలా మంది వయోపరిమితి పూర్తయిపోతోంది. ఈ నేపథ్యంలో వయో పరిమితిని పెంచాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ పాఠశాల ల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు విడుదల చేసిన డీఎస్సీ-2025 షెడ్యూల్ అభ్యర్థులకు కొత్త చిక్కులు తెచ్చి పెడు తోంది. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ మొదలు జూన్ ఆరో తేదీన పరీక్షల ప్రారంభానికి మధ్యలో 45రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో అంత తక్కువ కాలంలో పరీక్షలకు సన్న ద్ధం కావడం సాధ్యమేనా? అని అభ్యర్థులు పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తోందని సంతోషిం చాలో, సన్నద్ధమయ్యేందుకు కనీసం గడువు ఇవ్వకుండా హడావుడిగా షెడ్యూల్ జారీ చేసి నందుకు బాధపడాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

కడప జిల్లాలో 712 పోస్టులు..

డీఎస్సీ 2025 ద్వారా ఉమ్మడి కడప జిల్లాలో 712 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్1 - 34, హిందీ-18, ఇంగ్లిష్- 81, గణితం- 44, పీఎస్-30, బీఎస్-53, సాంఘికశా స్త్రం-65, పీఈటీ- 82 పోస్టులు ఉన్నాయి. ఎస్జీటీ-298 ఖాళీలున్నా యి. ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో గణితం 1, పీఎస్ 1, బీఎస్ 1, ఎస్జీటీ 1, జువైనల్ వెల్ఫేర్ విభాగంలో ఎస్జీటీ-3 ఖాళీలతో కలిపి మొత్తం జిల్లాస్థాయిలో 712 పోస్టుల భర్తీచేయనున్నారు.

90 రోజుల వ్యవధి అవసరం

డీఎస్సీ దరఖాస్తు గడువు, పరీక్షలకు మధ్య వ్యవధి చాలా తక్కువ ఉంది. విస్తృత సిలబస్‌ను పూర్తి చేసేందుకు 45 రోజులు సరిపోవు. విద్యాశాఖ హడావుడిగా షెడ్యూల్ ఖరారు చేసింది. కనీసం 90 రోజుల వ్యవధి అవసరం. అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచాలి. 2018 తరువాత చేపడుతున్న డీఎస్సీ కావడంతో వేలాది మంది అభ్యర్థులు నిరీక్షిస్తున్నారు. తెలంగాణలో 46ఏళ్లకు వయోపరిమితి పెంచారు. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా 46ఏళ్లకు పెంచాలి.

- ఎస్జీటీ అభ్యర్థి, వెంకటరమణ, గాలివీడు

మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ..

డీఎస్సీ 2025 కు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు గడువు ఇచ్చారు.మే 20 నుంచి మాక్ టెస్టు జరగనున్నాయి.మే 30 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్లోడింగ్, జూన్ 6వ తేదీ నుంచి జూలై ఆరు వరకు ఆయా కేటగిరీల వారీగా పరీక్షలు జరగు న్నాయి. పరీక్షల నిర్వహణ అనంతరం ప్రాథమిక కీ విడుదల, అభ్యంతరాల స్వీకరణ, తుది కీ విడుదల చేసి, మెరిట్ ప్రకటించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్లో పొందుపర్చారు.

భగ్గు మంటున్న.. భానుడు

మొదటి పేజీ తరువాయి.. రానున్న రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు 45డిగ్రీల పైనే పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చ రిస్తుంది. ప్రధానంగా ఈ ఎండల కు వృద్ధులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. ఎండలు భగ్గుమంటుండ టంతో శీతల పానీయాల విక్రయాలు గణనీ యంగా పెరుగు తున్నాయి. ఈ ఎండవేడిమి తట్టుకోలేక శీతల పా నీయాల వైపు పరుగులు తీస్తున్నారు. ఒక్కో కొబ్బరి బోండం రూ. 40 నుండి రూ. 50వల కు పలుకుతుండగా మజ్జిగ బాటిల్ 30 రూపా యల నుండి రూ.40 వరకు పెరిగింది. రాను న్న రోజుల్లో ఇవే ఉష్ణోగ్రతలు నమోదైతే వాటి ధరలు కూడా భారీగా పెరిగే అవకాశాలు న్నాయి. ఈ ఎండవేడిమికి తట్టుకోలేక ప్రజలు ఏసీలు, కూలర్ లను ఎక్కువగా వినియోగిస్తు న్నారు. దీంతో విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరుగుతోంది. అదేవిధంగా పండ్ల రసాలకు కూడా డిమాండ్ భారీగా ఉంది. ఇవే ఎండలు ఉగ్రరూపం దాలిస్తే భూగర్భజలాలు పూర్తిస్థాయిలో అడుగంటి మంచి నీటి సమస్య ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించని మినరల్ వాటర్ యాజమాన్యాలు కూడా ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నాయి. మొత్తం మీద రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ప్రాణాలతో చెలగాటం

మొదటి పేజీ తరువాయి.. వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక అభివృద్ధి జరగాలని ఈ ప్రాంత వాసులు కోరుకున్నారు. త్యాగాలు చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటూ లాభాల బాట నడుస్తున్నాయి. అయితే దురదృష్ట వశాత్తు ఈ ప్రాంత అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పరిశ్రమల యాజమాన్యాలు లాభాలు ఆర్జిస్తున్నా అభివృద్ధి మాటలకే పరిమితమైంది. ప్రజలకు మౌలిక వసతుల కల్పన కలగా మారిపోయింది. నిజానికి పరిశ్రమలు సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి నాంది పలకాల్సి ఉంది. కానీ పరిశ్రమల యాజమాన్యాలు చిన్నపాటి వైద్య శిబిరాల వంటి కార్యక్రమాలతోనే సరిపుచ్చడం జరుగుతోంది. పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుం దని ఆశించిన ప్రజలకు ప్రయోజనం శూన్యం. ఎటు చూసినా దుమ్ము, ధూళి, పచ్చదనం కరువైంది. ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికా రులు పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులతో చర్చించి అభివృద్ధి పనులకు నిధులు వెచ్చిం చేలా కృషి చేయడంతో పాటు ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇక్కడ సిమెంటు పరిశ్ర మల్లో ఉపాధి దక్కేలా కృషి చేయాల్సి ఉంది.

దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

మొదటి పేజీ తరువాయి.. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగా హన పెంచా లన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవె న్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేప డుతోందన్నారు. దళితుల అభ్యు న్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకా శాలను కల్పి స్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోం దన్నా రు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించా మని, పెండింగ్ కేసుల పరిష్కా రానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డీఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబంధిత డివిజన్ల డీఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబం ధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పశు పోషణతో రైతులకు ఆర్థిక బలం

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన పశుసంవర్థక శాఖ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ఆ శాఖలో విభాగాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని.. పశు పక్షాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుంద న్నారు. పశుసంవర్థక పాడిపరిశ్రమ శాఖలను మరింత పటిష్టం చేసే దిశగా భారత ప్రభు త్వం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పాడి, పశు సంవర్ధక శాఖల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఎన్.ఎల్.ఎం. పథకంను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పశు సంవర్థక శాఖ ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్థక శాఖ కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో పశుపోషణ, జంతు సంరక్షణ చాలా చక్కగా జరుగుతోం దని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పశుసంవర్థక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసారు. జిల్లా లో ఔత్సాహిక పాడి, పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశా లను పెంపొందించాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా.. ప్రభుత్వం అందించే రాయితీలతో యువతకు పారిశ్రామిక పశు సంవర్థక రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. పశు సంవర్థక శాఖ ద్వారా.. గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం, పశుగ్రాస, దాణా తయారీ లో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం వంటి ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వి, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఏడీలు, పశువైద్యులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పోషకాహారం అందించిన లీలావతి ఆసుపత్రి యాజమాన్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రధాన మంత్రి నిక్షయ పోషణ మిత్ర కార్యక్రమంలో భాగంగా డిటిసిఐ అధికారిణి డాక్టర్ శైలజ, ఎంటిసి డాక్టర్ గురుమహేష్ ఆదేశాలమేరకు మంగళవారం చిట్వేల్ రోడ్డులోని గవర్నమెంట్ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రంలో లీలావతి డయాబెటిక్ అండ్ చిల్డ్రన్స్ ప్రయివేట్ వైద్యశాల యాజమాన్యం డాక్టర్ దామోదర్ రెడ్డి సహకారంతో కోడూరు టిబి యూనిట్ లో ఉన్న నిరుపేద క్షయ వ్యాధి రోగులకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బ్రహ్మకుమారి చేతులమీదుగా 10 మంది క్షయ రోగులకు 6 నెలలకు సరిపడ విలువైన పోషక ఆహార ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మకుమారి, మాధవరెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ల సూచనలు సలహాలు పాటించి 6 నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది ఎం.మురళి (ఎంపిహెచ్ ఎస్), చెన్నారెడ్డి (డిపిసి), ఎస్ ఆసియా (ఎస్ టి ఎస్), జగన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం తగదు

- హౌజ్ కమిటీ మెంబరు మహబూబ్‌బాషా

విశాలాంధ్ర-పులివెందుల: ముస్లింలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వైసిపి నాయకులకు తగదని హౌజ్ కమిటీ మెంబరు మహబూబ్‌బాషా పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చౌకబారు రాజకీయాలతో పులివెందులలో వైఎస్ఆర్సిపి నాయకులు కొంతమంది ముస్లిం నాయకులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుండి ముస్లింను కల్లబొల్లి మాటలతో మభ్యపెడుతూ వారికి ఏమి చేయకున్నా చేస్తున్నామని కలరింగ్ ఇచ్చుకుంటూ వస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు తెలుగుదేశం నాయకులు ఏమి అభివృద్ధి చేశారో అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పులివెందులలో షాదీ ఖానాను ఎవరి హయాంలో కట్టారో రంజాన్ బక్రీద్ పండుగ రోజుల్లో తోఫాలు ఎవరు ఇచ్చారో ఇంకా తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు ఎంతో మేలు చేశామన్నారు. కొత్తగా ముస్లిం హక్కులను కాపాడుతాం మేమే ముస్లింలను ఉద్ధరించాం అంటూ పత్రికలకు ఎక్కుతూ ప్రజలను మోసం చేస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు మసీదుల గురించి మాట్లాడుతూ మసీదులకు అన్ని మేమే కట్టామంటున్నారు. మరి మర్కజ్ మసీదు 10 సంవత్సరాలైనా ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. పులివెందులలో కొంతమంది ముస్లిం నాయకులు లక్షల్లో దోచుకున్నది తమరు దగ్గర చిట్టా ఉందని అది కూడా త్వరలోనే బయట పెడతామన్నారు. ఇది నిజం కాదా.. వారి రండి చర్చకు సిద్ధం వారి పేర్లు ఏంటో కూడా నేను చెప్తానంటూ సవాల్ విసిరారు. ముస్లింలకు అతి పవిత్రమైన కురాన్ ను నెత్తిన పెట్టుకునే ప్రమాణం చేద్దాం ధైర్యం ఉంటే ముందుకు వచ్చే ప్రమాణం చేద్దాం రండి అని మరో సవాల్ విసిరారు. వైఎస్ఆర్సిపి నాయకులు ముస్లింలపై చిత్తశుద్ధి ఉంటే ఆనాడు రోడ్డు విస్తరణలో ఈద్గా స్థలం పోతుంటే. ఆనాడు నోరు మెదపని ముస్లిం నాయకులు ఈనాడు ఇష్టానుసారంగా ఇది చేశామ అది చేశామంటూ పత్రికలకు ఎక్కుతున్నారు. పులివెందుల ముస్లిం మైనార్టీ నాయకులకు విన్నపం చేసుకుంటున్నానని ఈ వైఎస్ఆర్సిపి నాయకులు మిమ్మల్ని ఇంకా మోసగిస్తూనే ఉన్నారని మీరు మీరు వీరువలలో పడవద్దని ఆయన కోరారు. ఇంకా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఈద్గా స్థలానికి 85 లక్షలు వైఎస్ కుటుంబ సభ్యులు కట్టారని పెద్దగా గొప్పలు చెప్పారని ఆ డబ్బు ఎవరికిచ్చారు అసలైన స్థలం యజమానికి ఇవ్వకుండా ఆక్రమించుకున్న మీ పార్టీ వారికి ఇవ్వడం దౌర్భాగ్యం కాదా అన్నారు. ఈ పార్టీ వానికి డబ్బులు ఇచ్చి ముస్లిం సోదరులకు మేలు చేశామని డబ్బాలు కొట్టుకుంటున్నారన్నారు. అసలైన స్థలం యజమానికి నోట్లో మట్టి కొట్టారన్నారు. ఇకనైనా చౌకబారు మాటలు మానుకొని ముస్లిం కమ్యూనిటీని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అభివృద్ధి కోసం ఆ పార్టీ ఈ పార్టీ లేకుండా మనమందరం చేయి కలిపి పాటుపడదామన్నారు. 2010లో ఒక ముస్లిం వారి భూమి 2ఎకరాల 62 సెంట్లు ఈద్గాకు ఇచ్చారు. అదే సంవత్సరంలో ఈద్గాను ధ్వంసం చేశారన్నారు. ఆ తర్వాత బిటెక్ రవి జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారన్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ వైస్ చైర్మన్ రహంతుల్లా, టిఎన్టియుసి కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు అజ్మతుల్లా, మైనార్టీ నాయకులు నాగిన్ భాష, అన్వార్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి తలిశెట్టి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలను ఆయన అభినందిస్తూ ఉత్తీర్ణత సాధించిన బాలికలకు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించాలన్నారు. పర్సంటేజ్ కోసం కాఫీలను ప్రోత్సహించద్దని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతమైనవన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిపిస్తుందన్నారు. 16340 డిఎస్సీ ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ ఉపాధ్యాయుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీనిచ్చారు.

ముగిసిన ఏడవ పౌష్టిక ఆహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక మండల కేంద్రం లో మంగళవారం బండకాడపల్లి నంబర్ 2 అంగన్వాడి కేంద్రం నందు పౌష్టిక పక్షోక్షవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్త్రీలు మొదట వెయ్యి రోజుల గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వరకు వారి సంరక్షణ పై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు స్వయంగా తమకు తామే వారికి సంబంధించిన సమాచారాన్ని పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకోవడానికి వీలు కల్పించుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ (సీఎంఏఎం) అమలు చేయడం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించుకోవడానికి వారికి అవగాహన కల్పించడం, చిన్నపిల్లలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యపరమైన జీవనశైలిని అలవాట్లను నేర్పించుట లాంటి నాలుగో అంశాలపై గర్భవతులకు బాలింతలకు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు, అంతేకాకుండా ఈ ఏడవ పౌష్టిక పక్షోక్షవాల కార్యక్రమం 8వ, తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అమ్మాజీ, ఏవి ప్రసన్న, రెడ్డిరాణి, పార్వతి, సూర్యకళ, తిరుమల, శ్రీలత, ప్రమీల భాయ్, రాణి గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

కలమల్ల ఎస్ఐగా సునీల్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని కలమల్ల పోలీసుస్టేషన్ ఎస్ఐగా సునీల్‌కుమార్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈయన కడప సైబర్ క్రైం విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా కలమల్ల ఎస్ఐగా బదిలీ అయ్యారు. నేడో రేపో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణ జరిగింది. కార్యక్రమాన్ని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి పరిశీలించారు. ఎర్రగుంట్ల మండల వ్యాప్తంగా 858 మట్టి నమూనాలను సేకరించాలన్నది లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని నరసింహారెడ్డి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మట్టి పరీక్షలు చేయించుకోదలచిన రైతులు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్ఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.నాగరాజు మంగళవారం ఎర్రగుంట్లలోని అర్బన్ హెల్త్ సెంటర్, పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్క్రీనింగ్ తక్కువగా ఉందని ఆశ, ఏఎన్ఎంలకు పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హనుమనగుత్తి గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో మలేరియా అధికారిని మనోరమ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డా.శివప్రసాద్‌రెడ్డి, స్థానిక వైద్యులు జ్యోత్స్న, శ్రీనాథ్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, విస్తరణ అధికారి రవిశంకర్‌రాజు, ఆరోగ్య పర్యవేక్షకులు ఓబులేసు, లక్ష్మీదేవమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓ పట్టు జారిందా.. ప్రాణాలు గోవిందా..

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నా ఆ మేరకు ప్రజల్లోకానీ ఆటో డ్రైవర్లలో కానీ అవగాహన రాలేదు. ఇందుకు వేంపల్లి ప్రాంతంలో కిక్కిరిసిన కూలీలతో వెళ్తున్న ఆటో ఓ ఉదాహరణ. అధికలోడు చట్టరీత్యా నేరం అని తెలిసినా వాటి నిబంధనల గురించి డ్రైవర్లు ఏమాత్రం ఖాతరు చేయలేదు. ఏడాది క్రితం పులివెందుల పట్టణ శివార్లలో ఇలాగే కిక్కిరిసిన కూలీలతో వెళ్తున్న ఆటోను ఎదురు వైపు నుంచి లారీ ఢీకొనడంలో ఇరువురు మహిళలు మృతి చెందారు. కిక్కిరిసిన ప్రయాణం ప్రమాదం అని తెలిసినా పరివర్తనలో మాత్రం మార్పు రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలను వ్యతిరేకించే ఆటోలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రయాణికులు కూడా ఇటువంటి వ్యవహారంలో మార్పు రావాలి. అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంది.

జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: జమిలి ఎన్నికల ఆలోచన ఒక పిచ్చి తుగ్లక్ ఆలోచన అని,ఇది అనవసరం, అసాధ్యం,ఆచరణ సాధ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడి యా సమావేశంలో మాట్లాడుతూ దేశమంత టా ఒకేసారి లోక్ సభకు,అసెంబ్లీకి,స్థానిక సం స్థలకు జమిలి)ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఇది జరగాలంటే రాజ్యాంగంలో ఆర్టికల్ 83, 85, 142, 144, 356కు రాజ్యాంగ సవరణలు జరగాలి.అది జరగాలంటే లోక్ సభలో,రాజ్య సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి.లోక్ సభ లో 362 మంది కావాలి.కానీ మోడీ ప్రభుత్వానికి 293 మంది మాత్రమే వున్నారు.రాజ్య సభలో 164 మంది కావాలి. 121మంది మాత్రమే వున్నా రు. రాజ్యాంగ సవరణ జరగ కుండా జమిలి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. జమిలి ఎన్నికల వలన ఎన్నికల ఖర్చు తగ్గుతుందని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో ఎన్నికల వ్యయం 0.01 శాతం మాత్రమే. మోడల్ కోడ్ వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని చెప్పడంలో వాస్తవం లేదు.పాత పథకాలు కొనసాగుతాయి.కొత్త పథకాలను ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకొని అమలు చేయవచ్చన్నారు. జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని, అవినీతి విశృంఖలమవుతుందన్నారు.

మలేరియా నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ మలేరియా నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ఖాజా మొయిద్దీన్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మలేరియా నివారణ, లక్షణాలు, చికిత్సపై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ప్రత్యేక ప్రసంగాలు, సమాచార లఘుచిత్రాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొయిద్దీన్ మాట్లాడుతూ మలేరి యాను సమర్థవంతంగా నియంత్రిం చాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంతి కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, ప్రేమలత పాఠశాల ప్రిన్సిపల్ హరిత, ఆశాకార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం



- నిరుద్యోగ యువతను మోసగిస్తున్న అల్ట్రాటెక్
- నూతన నియామకాలకు తిలోదకాలివ్వడం తగదు
- నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలమకూరు అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమపై తమ పోరాటం ఆగదని నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన చిలమకూరు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సిమెంటు పరిశ్రమ యాజమాన్యం గత 30ఏళ్లుగా ఒకే కుటుంబానికి కాంట్రాక్టు పనులు కట్టబెట్టడం శోచనీయమన్నారు. సీఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి మాటను మరచిన యాజమాన్యం విద్య, వైద్యం వంటి రంగాలకు కూడా తిలోదకాలివ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగులను బయటి ప్రాంతాల నుంచి నియమించుకొని భూ నిర్వాసితులకు అన్యాయం చేయడం దారుణమన్నారు. ఆయా రైతు కుటుంబాలకు ఎలాంటి సహకారం ఇవ్వకపోవడాన్ని భూపేష్ తప్పుపట్టారు. సమీప గ్రామాల ప్రజలకు న్యాయం జరిగేంత వరకు స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డితో కలిసి పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. పదవీవిరమణ పొందిన కార్మికుల స్థానంలో నూతన నియామకాల ప్రక్రియను చేపట్టకపోవడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతను మోసగించడమేనని భూపేష్ దుయ్యబట్టారు. పరిశ్రమ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన దండుపల్లె, చిలమకూరు, చిన్నజుటల్లె, రంగసాయిపురం, సున్నపురాళ్లపల్లె గ్రామాల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

విశాలాంధ్ర-సుండుపల్లె: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అన్ని వసతులతో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం యూనిఫామ్ బూట్లు పుస్తకాలు ప్రభుత్వం అందిస్తోందని అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పౌష్టికాహారం ఇవ్వండి అనేక వస్తువులతో కూడిన విద్య అందుతుందని మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని, ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ రవీంద్ర నాయక్, ఉపాధ్యాయులు ఆరిపుల్లా మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: తొండూరులోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ 7వ పౌష్టికాహార పక్షోత్సవం సందర్భంగా వెయ్యి రోజుల సంరక్షణ గురించి ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు 2సంవత్సరాలు పూర్తి అయ్యే కాలాని 1000రోజుల సంరక్షణగా పరిగణింప బడుతుందన్నారు. గర్భిణి ప్రతిరోజు తినే ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు పండ్లు తీసుకోవాలన్నారు. రక్తహీనత రాకుండా కూడా పైన చెప్పినవి తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటినుండి 6 నెలల పాటు పూర్తిగా తల్లిపాలు పట్టాలని, 7వ నెల నుండి తల్లి పాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని వివరించారు. కార్యక్రమంనకు మండల విద్యాశాఖధికారి భారతి, రాధారాణి, సూపర్ వైజర్ రమణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, గురుతేజ, గాయత్రి గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం డిడిగా శేఖర్

విశాలాంధ్ర-కడప: వైద్య, ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్-4 డిప్యూటీ డైరెక్టర్(డిడి)గా వై.శేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడపలోని స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అసిస్టెంట్ డైరెక్టర్గా విధులు చేపడుతున్నారు. ఆయన వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డిడి భక్తవత్సలం పదోన్నతి పై ఏపీ రిక్రూట్మెంట్ బోర్డ్ జాయింట్ డైరెక్టర్గా వెళ్లారు. ఈ స్థానంలోకి శేఖర్ వచ్చారు. వారు మాట్లాడుతూ డిడిగా బాధ్యతలు చేపట్టినందుకు సంతోషం గా ఉంది.జోన్-4 ఉద్యోగుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తాను. ఉద్యోగుల సర్వీస్ తదితర అంశాల సమస్యలను పరిస్కరిస్తానన్నారు.

సీనియారిటీ జాబితాలో తప్పులను సరి చేయాలి: ఆపస్

విశాలాంధ్ర-గాలివీడు: ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో తప్పులను సరిచేయాలని ఆపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీనియార్టీ జాబితాలో తప్పులను సరిచేయాలని, ప్రచురించబడిన అన్ని క్యాటగిరీ/సబ్జెక్ట్ల సీనియారిటీ జాబితాల్లో చాలా మంది ఉపాధ్యాయులు వారికి ర్యాంకు, మార్కులు గుర్తులేనందు వలన చాలా మంది ఉపాధ్యాయులు రోస్టర్ ర్యాంకునే మెరిట్ ర్యాంకుగా భావించి నమోదు చేయించుకుని మంచి మెరిట్ ర్యాంక్ వచ్చిన వారికంటే జబితాలోని వరుసక్రమంతో ముందు నిలిచారన్నారు. కనుక ప్రతి ఒక్కరి మార్కులు, మెరిట్ ర్యాంకులను జాబితాలో పొందుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేగాక ప్రతి డిఎస్సీ సెలక్షన్ జాబితాను మన జిల్లా విద్యాశాఖాధికారి వెబ్సైట్లో ఉంచాలని కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు డి.రామేశ్వర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ డీఆర్పీలకు, ఎస్ఎస్సి పరీక్షల మూల్యాంకన విధుల్లో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయులకు వెంటనే గౌరవ వేతనం చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, మండల అధ్యక్షులు రెడ్డెయ్య రాజు, ప్రధాన కార్యదర్శి నరేంద్రనాయక్, ఆపస్ నాయకులు రాజేంద్రప్రసాద్, రెడ్డెయ్య, రవీంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిని ఘనంగా సన్మానించిన పబ్లిక్ హెల్త్ నర్సులు

విశాలాంధ్ర-కడప: కడప వైద్య, ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయంలోని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బి. రామగిడ్డయ్యను మరియు ఆర్డి ఆఫీసు సిబ్బంది డిప్యూటి డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ మరియు సీనియర్ అసిస్టెంట్ వనిషలను పబ్లిక్ హెల్త్ నర్సులు (పిహెచ్ఎన్(ఎస్టీ)లు శాలువా కప్పి, పూలబుకేతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పదోన్నతి పొందిన పబ్లిక్ హెల్త్ నర్సులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంలో మద్యం విక్రయాలపై చర్యలేవి

● ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం కేంద్ర పరిధిలోనే జోరుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్యకడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపులు నిర్వహిస్తే తక్షణమే చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెడతామని ఒకవైపు చెబుతూనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో స్థానిక ఐదు రోడ్ల కూడలి, మల్లెపల్లి రోడ్డు, కనుమ పోలేరమ్మ గుడి దగ్గర బ్రహ్మ సాగర్ రోడ్డు మరియు జిల్లా పరిషత్ పాఠశాల పక్కన అమ్మవారి శాల మొదలగు ప్రాంతాల్లో హొటళ్ళు, కూల్ డ్రింక్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా నిర్వహిస్తున్నట్లు వివిధ పత్రికల్లో వివిధ రూపాల్లో వచ్చిన విషయం విదితమే. విద్యార్థులకు,ప్రజలకు పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందికరంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు, బి.మఠం పోలీసు వారు పుణ్యక్షేత్రంలో మద్యం విక్రయ దరులపై చర్యలు తీసుకొని బెల్టుషాపుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టి పుణ్యక్షేత్రంలో మద్యం విక్రయాలు అరికట్టాలని మరియు బ్రహ్మంగారిమఠం మండలం వ్యాప్తంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై తక్షణమే చర్యలు తీసుకొని బెల్ట్ షాపు నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ రాయల్, జిల్లాసమితి సభ్యులు లోకేష్, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

● అంబేద్కర్ అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీ

విశాలాంధ్ర-ఖాజీపేట: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరు గాంచాడని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచనల మేరకు కడప జిల్లా లోని ఖాజీపేట మండల పరిధిలోగల బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్స్ నందు కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో "పీపు ల్ అవేర్నెస్ అభియాన్" కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ను అనేక రకాలుగా అవమాన పరుస్తూ ఆయన చనిపోయిన తర్వాత కూడా ఆయనకు ఢిల్లీలో అంతిమ సంస్కారాలు కూడా నిర్వహించకుండా రాజ్యాంగ ద్రోహం చేశారని నేడు ప్రధానమంత్రి మోడీ పంచరామాల పేరుతో ఆయన జన్మించిన చదివిన తిరగాడిన, ఆయన నివసించిన ప్రాంతాన్ని అభివృద్ధి పరచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఘనమైన నివాళులర్పిస్తూ నేడు పార్లమెంటు ప్రాంగణంలో కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, రవిచంద్ర రెడ్డి, బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, రామకృష్ణ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ తదితరులు కలిసి పాల్గొన్నారు.

భూ రి సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రామాపురం: -రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ రీ సర్వేలను పతిష్టాత్మ కంగా పారదర్శకంగా నిర్వహించాలని తాసి ల్దార్ రామాంజనేయులు అన్నారు. మండల ంలోని గోపగుడిపల్లిలో భూముల రీసర్వే పై మంగళవారం ప్రజా ప్రతినిధులతో రైతులతో కలసి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చర్యలుచేపడుతుందని తాసిల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు. భూ రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించారు. రీసర్వేలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొత్తగా భూసర్వే చేసి హద్దులు నిర్ధారించనున్నట్లు తెలిపారు. మారిన ప్రామాణిక కార్యాచరణ విధానం ప్రకారం గ్రామాల్లో భూ వివాదాల పరిష్కారంతో పాటు రికార్డులను సమి కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం న్నారు. సర్వేబృందం ఒక్కో బ్లాకుగా విభజించుకుని షెడ్యూల్ను తయారు చేసుకుని పారదర్శకంగా రీసర్వే జరిపించడం జరుగుతుందన్నారు. రైతుల పొలాల గట్ల వద్దకు రెవిన్యూ సిబ్బంది వచ్చినప్పుడు తమ పొలాల గట్లను రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజనేయులు సర్పంచులు సరోజమ్మ ధనలక్ష్మి. నాయకులు చంద్రమౌళి తిమ్మారెడ్డి రేఖ నారాయణ బ్రదర్స్. చిట్టి రెడ్డెయ్య. ముంగర సుబ్బయ్య. ఎస్ కృష్ణయ్య. ఏం వెంకటరామరాజు. సర్వేర్లు మోహన్ రెడ్డి బాబ్ జాన్. విఆర్వోలు వెంకటసుబ్బయ్య. రాధిక. సిబ్బంది శివయ్య ఏపీవో పెంచలయ్య పాల్గొన్నారు.

ఆశ కార్యకర్త సమస్యల పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు: రెండు దశాబ్దాల కు పై పడి చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షులు మరియమ్మ ఏఐటీయూసీ పట్టణ నాయకులు ప్రసాదు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వ హించి అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ నిజాముద్దీన్కు పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల నుండి ఎలాంటి విద్యా అర్హత లేకుండా వయసుతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేస్తూ వస్తున్న ఆశ కార్యకర్త సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫ్లమయ్యాయి అని అన్నారు.కరోనా కష్టకాలంలో కూడా సేవ చేసిన ఘనత ఆశ వర్కర్లకి ఉందని. కరోనా కాలంలో 6000 రూపాయలు అలవెన్స్ ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైపల్యమే అన్నారు.ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు.ఎవరైనా ఆశ కార్యకర్త మరణిస్తే కుటుంబంలో వారికి ఉద్యోగం కల్పించాలని కోరారు.ఇలా అనేక సమస్యల పైన వారు నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు విజయమ్మ, సరళ, బాల గంగమ్మ,ప్రభాతి, కమలమ్మ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో సౌకర్యాలేవీ.?

- కలెక్టర్ కార్యాలయంలో మౌలిక వసతులు కరవు
- ఏటిఎం సెంటర్లు, పోస్టల్ పాయింట్, కొరియర్ సర్వీసులకు నోచుకుని వైనం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రమైనా సౌకర్యాలు ఇప్పటికీ లేవు. ముఖ్యంగా కలెక్టరేట్ మౌలిక వసతులు కరువయ్యాయి. జిల్లా కేంద్రమై సుమారు మూడేళ్లవుతున్నా ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం సౌకర్యాలకు దూరంగా ఉంది. 2022 ఏప్రిల్ 4వ తేదీన అప్పటి వైసిపి ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె, నియోజకవర్గాలను కలిపి రాయచోటిని అన్నమయ్య జిల్లాగా ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పాటు చేసే సమయంలో మాసాపేటలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంగా ఏర్పాటు చేశారు. ఇక్కడ దాదాపు 20కి పైగా జిల్లా కార్యాలయాలున్నాయి. దాదాపు 200 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. జిల్లా ఏర్పాటు క్రమంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కలు మాత్రమే ఉన్నాయి. తర్వాత అక్కడ ఎలాంటి వస్తువులు గాని, పనులు గాని చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు అవుతున్నా ఇంత వరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు, ప్రజలకు కావాల్సిన సదుపా యాలు కల్పించలేదు. కలెక్టరేట్ భవనానికి కావాల్సిన స్థలాన్ని కేటాయించలేదు. నాలుగు సంవత్సరంలో హడావుడిగా అరకొరగా పనులు మాత్రమే చేపట్టారు. వారికి అక్కడ అవసరమైన ఏటిఎం సెంటర్ ఏర్పాటు చేయలేదు. డబ్బులు కట్టాలన్నా, తీసుకోవాలన్నా రాయచోటికి కిలోమీటర్ల రావాల్సిన పరిస్థితి. పోస్టల్ యూనిట్ పాయింట్ కూడా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు కోరుకుంటున్నారు. ఏదైనా పార్సల్ చేయాల్సిన అవసరం ఉంటే కచ్చితంగా టౌనక్కు వచ్చి చేయాల్సిందే. ఏదైనా చిన్న పనిపైన టౌన్ కి రావాల్సి వస్తే ఆటోకు రాను, పోను వంద రూపాయలు చెల్లించాలని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది చెప్పుకొస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కనీస వసతులు అందుబాటులో లేకపోవడంతో చాలామంది సిబ్బంది రకరకాల ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, జిల్లాలోని ప్రజలు పని అయిపోయిన వెంటనే తిరిగి వారి ఇంటికి చేరుకునేందుకు రోడ్డుపైన బస్సు షెల్టర్ లేక బస్సు, ఆటోల కోసం గంటల తరబడి ఎండకు, గాలికి, వానకు నిలబడి అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. అసలే అంతంత మాత్రమున్న అటెండర్లు ఆపై రెండు మూడు సెక్షన్లకు కలిసి ఒకరే పని చేస్తున్న పరిస్థితి. ఈ విషయాలపై సంబంధిత అధికారులు చొరవ చూపించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వాదన కూడా బలంగా ఉంది. ప్రతి శనివారం జెసి కోర్టు, డిఆర్ కోర్టుకు వచ్చేటువంటి ప్రజలు, న్యాయవాదులు వారి వాహనాలు మండుటెం డలో ఎండి వానకు తడిసి ముద్దవుతున్న పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది.

- నిరుపయోగంగా మరుగుదొడ్లు

కలెక్టరేట్ కార్యాలయం వెనుక భాగంలోని బాలికల మైనార్టీ హాస్టల్ భవనంలో ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, జిల్లా చేనేత, టూరిజం, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఔషధ, జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా ఆడిట్ తో పాటు పలు జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అక్కడ మరుగుదొడ్లు ఉన్నప్పటికీ పైపులైన్, నీటి సౌకర్యం లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. అక్కడ దాదాపు ఉద్యోగులు, వందలాది మంది ప్రజలు వస్తూ ఉంటారు. ఆ కార్యాలయాలలో మహిళ ఉద్యోగం కూడా అనేకమంది పనిచేస్తున్నారు. మరుగుదొడ్లు లేక అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయాల పైన చొరవ తీసుకొని వీలైనంత త్వరలో సౌకర్యాలు కల్పించాలని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది కోరుకుంటున్నారు.

శాశ్వత భవన సముదాయ నిర్మాణాలను చేపట్టాలి

కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు జిల్లా కార్యా లయాల శాశ్వత భవ నాల సముదాయం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు వెంటనే చేపట్టాలి. కలెక్టర్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యా లయాలన్నీ విద్యా సంస్థల భవనాల్లో కొనసాగుతున్నాయి. అన్ని విధాలా వెనుకబడిన రాయచోటిలో విద్యా అభివృద్ధి మరింత కుంటుపడుతుంది. జిల్లా కేంద్రమైన రాయచోటికి సమాన దూరంలో ఉన్న మదనపల్లె, రైల్వేకోడూరులను దృష్టిలో పెట్టుకొని రాయచోటి-రాజంపేట రోడ్డు మార్గం నుండి రాయచోటి-పీలేరు రోడ్డు మార్గంలో గాని, రాయచోటి మదనపల్లె రోడ్డు మార్గంలో గాని కలెక్టర్ కార్యాలయం శాశ్వత భవనాల నిర్మాణాలు చేపట్టాలి

- చందనకుమార్ రెడ్డి

వసతులు కల్పించాలి

కలెక్టరేట్ వెనుక భాగం లో ఉన్న కార్యాల యా లకు బాత్ రూమ్ములకు పైప్ ఏర్పాటు చేసి నీటు వసతిని కల్పించాలి. కలెక్టరేట్ ఎదు రుగా రోడ్డుపైన ఎండ, వర్షాలకు బస్సు షెల్టర్ లేక కలెక్టరేటు వచ్చే మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయి. చలివేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

- విజయమ్మ

వేటగాళ్లను రక్షించి రైతులని జైల్లో పెట్టిన అటవీ శాఖ అధికారులు

- విచారణ జరపకున్న రైతుల్ని ఎలా అరెస్టు చేస్తారు
- అటవీశాఖ అధికారుల తప్పిదాలకు రైతులను బలి చేస్తారా?
- రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మండలం పొన్నూటి పాలెం గ్రామంలో వేటగాళ్ల అమ ర్చిన ఉచ్చులో చిక్కుకొని ప్రాణాలతో కొట్టు మిట్టాడుతున్న చిరుతని చూసిన స్థానిక రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వ డం, అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్న,సకాలంలో చిరుతకు ఉచ్చును తొలగించకోవడం వల్ల చిరుత మర ణించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు. అటవీ శాఖ అధికారుల తప్పిదాలను కప్పి కువుచ్చుకోవడం కోసం అమాయకులైన రైతులని అరెస్టు చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు.ఈ సంఘటన పైన మంగళవారం సిపిఐ నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించి గ్రామాల్లో విచారణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పిఎల్ నరసింహులు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు సమయానికి చిరుతకి వచ్చు ను తొలగించి ఉంటే చిరుత ప్రాణాలతో బయ టపడేదని, రైతులు చిరుతలు నీరు అందించే ప్రయత్నం చేసిన,వారిని అధికారులు అడ్డుకో వడం, అధికారుల చిరుతని కాపాడే ప్రయత్నం చేయకపోవడం, అధికారుల నిర్లక్ష్యం, చేతకా నితనం వల్ల చిరుత ప్రాణాల కోల్పోయిందని అన్నారు. వారి తప్పిదాలను రైతుల పైన నెట్టివేసి తప్పుడు కేసులను నమోదు చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. దళితుడైన గంగాధర్ తన కుటుంబ పోషణ కోసం ఒక నెల క్రితం కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటే,ఆభూమికి పక్కనే ఫారెస్ట్ లో చిరుత వలో చిక్కుకుందని గంగాధర్ పైన కేసు నమోదు చేసి జైల్లో పెట్టి ఆ కుటుంబానికి దిక్కే లేకుండా చేశారన్నారు. ఫారెస్ట్ అధికారులకు వేటగాళ్లతో మంచి సంబంధాలు ఉన్నాయని,వేటగాళ్లు చేసే ప్రతి పని ఫారెస్ట్ అధికారులకు తెలుసని,వేటగాళ్ల ఆగడాలను ముందే నియంత్రణ చేసి ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదని, అమాయకులైన రైతుల పైన అక్రమ కేసులు పెడితివి కాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దీనిపైన అటవీ శాఖ అధికారులు కాకుండా,ఒక ఐఎఎస్ స్థాయి అధికారితో విచారణ జరిపించి వచ్చును అమర్చిన వారిని గుర్తించి వారిపైన చట్టపర మైన చర్యలు తీసుకోవాలని, చిరుతప్రాణాలు కాపాడలేని అటవీ శాఖ అధికారులని సస్పెండ్ చేయాలని, రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి, దేవా, తిరుమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన శ్రీనలంద స్కూల్ కాన్వొకేషన్ డే సంబరాలు

విశాలాంధ్ర-కడప: స్థానిక శ్రీ నలంద పాఠశాలలో గత రెండు రోజుల నుండి కాన్వొకేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా పాఠశాలలో ఎల్కేజీ, నర్సరీ విద్యార్థులు డాన్సులు, పద్యాల తో అదరగొట్టారు. అలాగే పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఒలంపియాడ్, ఆస్ట్రేంజలకి సంబంధించిన సర్టిఫికెట్స్ ను రిటైర్డ్ ఎంఈవో ఎం.శంకరయ్య చేతుల మీదుగా అందజేశారు. ఇక రెండవ రోజు సంబరాలు అంబరాన్ని తాకాయి. యుకేజీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలో అడు గుపెట్టబోయే చిన్నారులకు కాన్వొకేషన్ డేని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లలు తమ డాన్సులతో, స్పీచ్‌లతో స్కిట్‌లతో కార్య క్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను అబ్బు రపరచారు. అలాగే ఒలంపియాడ్ లో జిల్లా స్థాయికి 43మంది, రాష్ట్ర స్థాయికి 08 మం ది జాతీయ స్థాయికి 02 ఎంపికైన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజ మాన్యం హర్షం వ్యక్తం చేశారు. రెండవ రోజు పాఠశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు అధ్యా పకులు, రచయిత,కవి అయినటువంటి రామ కృష్ణ చేతుల మీదుగా ఈ విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి, కోఆర్డినేటర్స్ శివ, లక్ష్మీనారాయణమ్మ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దిగువపల్లి పంచాయతీలో రీసర్వే

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని దిగువపల్లి పంచాయతీలో భూములకు శాశ్వత.భూ హక్కు కల్పించాలని సర్వే పూర్తి చేసి పూర్తి గా రైతు కు భూమి శాశ్వత పట్ట కలిగే విధంగా తయారు చేయడానికి ప్రభుత్వం ఇంథా ప్రతిష్టాత్మ కంగా రెసర్వే కార్యక్రమం చేస్తున్నామని దేన్నీ మొదట గ్ సిద్దవరం పంచాయతీలో చేసామని మండలంలో రెండవ దశ దిగువపల్లి పంచాయతీ ప్రారంభమైనదని రైతులు అధికారులకు సహకరించి అధికా రులు అడిగిన పత్రాలను వారికి ఇచ్చి. రీసర్వే సక్రమంగా జరిగేలా చూడాలని తాసిల్ ధర్ షేక్ షఫ్యాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు విఆర్ఓలు అధికారులు పాల్గొన్నారు.

23న రితీష్ రెడ్డి, విజయమ్మ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-అట్లూరు: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకునేం దుకు సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) ఏర్పాటు చేయడం జరిగిందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వ యకర్త (ఇంచార్జ్) యువ నాయకుడు రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధ వారం పార్టీ నాయకులు క్యాడర్ యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈనెల 23న బుధవారం బద్వేల్ పార్టీ ఆఫీసులో గల తమ గృహం లో ఉదయం 10 గంటలకు ఈ పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి నియోజకవర్గంలో ఉన్న నాయ కులు పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చునని రితీష్ రెడ్డి విజయమ్మ తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు తప్పనిసరిగా హాజరుకావాల ని రితీష్‌రెడ్డి తెలియజేశారు.

ఇంటర్ షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం: విద్యార్థులకు ప్ర భుత్వం జారీచేసిన ఇంటర్ షిప్ సర్టి ఫికెట్లను మంగళవారం పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు పుష్పలత అందజేశా రు. మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మంగళవారం రుచి విద్య కో ర్సులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 10వతరగతి విద్యార్థుల్లో 8మంది 2024-2025 వి ద్యా సంవత్సరం వేసవి సెలవుల్లో ఒకే షనల్ ఎడ్యుకేషనల్ పౌండ్ ఇంటర్ షిప్ పూర్తి చేసిన విద్యార్థినులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు గల కోర్సులను ఎంచుకొని చదవడం ద్వారా రానున్న రోజుల్లో ఆర్థిక పురోభివృద్ధి సాధించవచ్చునన్నారు.

శ్రీ సాయి హైస్కూల్‌లో ఘనంగా కాన్వొకేషన్ డే

విశాలాంధ్ర-కడప: స్థానిక సిద్దవటం శ్రీ సాయి హైస్కూల్ నందు ప్రీప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రైమరీ స్కూల్‌కు ప్రమోట్ అవుచున్న శుభ సందర్భంలో కాన్వకేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సిద్దవటం ఫారెస్ట్ రేంజర్ కళావతి మాట్లాడుతూ శ్రీ సాయి పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు కావలసిన సకల సౌకర్యాలతో పిల్లలకు విధ్యనందిస్తూ పోటీ పరీక్షలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో విధ్యార్థులను ప్రోత్సహిస్తూ, క్రమశిక్షణకు మారు పేరుగా విధ్యనందిస్తునందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ప్రీప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులందరికీ కోర్స్ కంప్లీట్ సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ప్రీ ప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ కొక్కంటి రేవతిదేవి, హెడ్ మాస్టర్ రాజేష్, ఇంచార్జి చిన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్మహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌భాష కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి మంగళవారం తాడేపల్లి కేంద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి జననేత జగన్మోహన్ రెడ్డిని కలిసి జిల్లా సమస్యలపై పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది ఈ కార్యక్రమంలో కడప నగర సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి, ఇతర అంశాలపై పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందనీ తెలిపారు.

ఉర్దూ డీఐ పోస్టులు భర్తీ చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జోన్-4 (రాయలసీ)లోని ఖాళీగా ఉన్న కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాల ఉర్దూ డీఐ (డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్) పోస్టులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పిస్తూ భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్ ముహమ్మద్ అయుబ్, వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్‌లు ఆర్‌జెడి శామ్యూల్‌ని వినతి పత్రం అందజేశారు. మంగళవారం కడప నగరంలోని ఆర్జెడి కార్యాలయంలో వారు కలిసి మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల పర్యవేక్షణకు, సమగ్రాభివృద్ధికి ఉర్దూ డిఐ అధికారులు ఎంతో దోహదపడతారని, వారు లేని కారణంగా గత దశాబ్ద కాలంగా ఉర్దూ పాఠశాలలు ఎంతో నష్టపోయాయని త్వరలో హెచ్‌ఎంలకు పదోన్నతులు కల్పిస్తున్న తరుణంలో సమాన హోదా కలిగిన ఉర్దూ డిఐ పోస్టులు కూడా భర్తీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్, నగర అధ్యక్షులు ఖాదర్ బాషా, కోశాధికారి నూరుల్లా పాల్గొన్నారు.

సమిష్టి కృషితో పని చేద్దాం.. ప్రగతిని ప్రజలకు పంచుదాం

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో పనిచేసే.. ప్రగతిని నియోజకవర్గ ప్రజలకు పంచుదామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆకాంక్షించారు. మంగళవారం మండల కేంద్రంలో టిడిపికి కంచుకోటగా ఉన్నటువంటి మేక వారి పల్లి, మిట్టమీద పల్లి, కొల్లా వారి పల్లి గ్రామాలలో ఉన్నటువంటి ద్వితీయ శ్రేణి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు అవుతున్న పార్టీలో అసమానతలు ఉన్నాయని, వాటన్నిటిని పక్కనపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాజంపేట అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉత్తేజపరిచారు. ప్రధానంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించాలంటే.. మీ అందరి సహకారంతోనే సాధ్యమవుతాదని తెలియజేశారు. గత రాక్షస పాలనలో తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. పసుపు జెండాను మోసిన ప్రతి కార్యకర్తకు ఎటువంటి కష్టం వచ్చినా.. అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముందు వరుసలో ఉంటానని తెలియజేశారు. గతంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను పక్కనపెట్టి రాజంపేట అభివృద్ధిలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు చమర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుడారు సుబ్రహ్మణ్యం నాయుడు, గుడారు విజయ్ చందు. రాజంపేట టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు కొండయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, నాగినేని నాగేశ్వర్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సురేష్ రాజు, మిట్టమీద పల్లి ఉప సర్పంచ్ నాగినేని నరసింహనాయుడు, కొల్లా వారి పల్లి ఉప సర్పంచ్ మేక నరసింహ నాయుడు, మేక రమణ, మేడికొండు రవికుమార్ నాయుడు, డాక్టర్ దగ్గుపాటి నవీన్ నాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత నాయుడు, కూచివారిపల్లె ఉపసర్పంచ్ మల్లికార్జున నాయుడు, పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్ నాయుడు, చంద్రబాబు, నాగినేని దివాకర్, విష్ణు, మారాతు కృష్ణ, కాటం రవి, గుడారు నాగయ్య, వెంకటేశ్వర్లు, మారతు సుబ్రహ్మణ్యం, నాగినేని నారాయణ, చందు, బాలాజీ, గుడారు నరేష్, కావుటూరు కర్ణ, ముల్లగూరి ఆంజనేయులు, పచ్చ నవీన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం
- టిడిపి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంట్ అధ్యక్షులు

వీఆర్వోపై వెటర్నరీ డాక్టర్ దాడి చేశాడని ఫిర్యాదు

విశాలాంధ్ర-గాలివీడు: పందికుంట వీఆర్వో యర్ర కదిరిగాండ్ల జయన్న విధి నిర్వహణలో ఉండగా నూలివీడు వెటర్నరీ డాక్టర్ కానాల హేమసుందర్ రెడ్డి ఆయన తండ్రి కనాల రామచంద్రా రెడ్డి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.వీఆర్వో కథనం మేరకు మంగళవారం మధ్యాహ్నం తాసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో జయన్న విధుల్లో ఉండగా పందికుంట గ్రామం దేవరపల్లెకు చెందిన కానాల రామచంద్రారెడ్డి సాయంకాలం కార్యాలయం వద్దకు వచ్చి పందికుంట కాకుండా రామాపురం మండలం అసనాపురం గ్రామం నగిరెడ్డిపల్లెకు చెందిన పొజిషన్ సర్టిఫికెట్లు చెయ్యాలని బెదిరించగా వీఆర్వో తమ పరిధిలో లేనివి చెయ్యడం కుదరదన్నారు. దీంతో కోపంతో ఊగిపోయిన రామచంద్రా రెడ్డి ఆయన కుమారుడు హేమసుందర్ రెడ్డి కులం పేరుతో దూషిస్తూ తనపై దాడి చేశారని వీఆర్వో ఫిర్యాదులో స్పష్టం చేశారు.

జిల్లా జడ్జిని కలిసి పుష్ప గుచ్ఛం అందచేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం: కడప జిల్లా జడ్జి సి.యామినిని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులోని తన ఛేంబర్లో ఉన్న నూతన జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.న్యాయ వ్యవస్థ మరియు పోలీస్ శాఖ కలిసి సమన్వయంతో కృషిచేసి ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండేలా చూసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కేసుల పరిష్కారం, మహిళల భద్రత, నేరాల నివారణపై వారు మాట్లాడారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పిగొడదాం

.విశాలాంధ్ర-రాయచోటి రూరల్: దేశంలో భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్‌పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974వ సంవత్సరం పశ్చిమబెంగాల్లోని నగ్జల్ బరి ప్రాంతంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పార్టీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం, భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిని సాధించి పెట్టాలనే లక్ష్యంతో అధికార పార్టీలో ఉన్న భూస్వాములను వ్యతిరేకించి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పార్టీ ఏర్పాటు అయిన ఆనాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందులను, నిర్బంధాలను అధిగమించి జాతీయ స్థాయిలో వామపక్ష పార్టీలలో అగ్రగామిగా నిలిచిందన్నారు.అందులో భాగంగానే బీహార్, చత్తీస్గఢ్, జార?ండ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో శాసన సభ్యులను, పార్లమెంట్ సభ్యులను కలిగి ఉన్న పార్టీ లిబరేషన్ పార్టీ అన్నారు.బిజెపి ప్రభుత్వం భారతదేశ సంపదను ఆదానీ, అంబానీలకు అప్పజెప్పడం కోసం ఖగర్ ఆపరేషన్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసుల పైన నరమేధం సృష్టిస్తోందన్నారు. దీనిని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అలాగే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి తద్వారా ఐక్యంగా ఉన్న భారత ప్రజల వద్ద అనైక్యత సృష్టించి భారతదేశాన్ని హిందువు దేశంగా ప్రకటించకూడదనే విధంగా చేస్తోందన్నారు. ఇది సరైన పరిమాణం కాదని,ఇదే కొనసాగితే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చి ఆరకంగా బిజెపికి బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు రమణ,రఘునాథ్ నాయుడు, సుజాత,పార్టీ సభ్యులు పెద్దన్న, రామాంజి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

డిడిని ఘనంగా సన్మానించిన ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది

విశాలాంధ్ర-కడప: కడప ప్రాంతీయ వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వై.శేఖర్‌ను ఆర్‌డి ఆఫీస్ సిబ్బంది శాలువా కప్పి,పూల బొకేతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్య, ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్లు గోపాల్‌రెడ్డి, వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు బత్తినయ్య, వనిష, ఏఎస్ఓ కరుణాకర్, ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే సిపిఐ ఎంఎల్ పార్టీ లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సమాజంలో ప్రజాచైతన్యమే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రధాన లక్ష్యం అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగిచెన్నయ్య పేర్కొన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోడూరు టౌన్ లో టోల్ గేట్ వద్ద ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ 1974లో పశ్చిమ బెంగాల్‌లోని నగ్జల్ ప్రాంతంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ ఆవిర్భవించి నేటికి 51 సంవత్సరం అయిందన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందులను, నిర్బంధాలను ఎదుర్కోందన్నారు. దేశంలో మతోన్మాదం అజ్ఞానం మూఢ విశ్వాసాలు పెరిగిపోవడం వలన సమాజానికి తీరని నష్టం కలుగుతుందన్నారు. మతోన్మాదం పెంపొందించడానికి కొన్ని రాజకీయ శక్తులు ప్రేరేపిస్తున్నాయని వీటిని తిప్పి కొట్టడానికి కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బిల్లు ప్రవేశ పెట్టి ముస్లింల ఐక్యతను బిజెపి దెబ్బ తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, వ్యవసాయ బంజరు భూములు, ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు వడ్డి జయసింహ, చౌడవరం భాస్కర, మార్కా భాస్కర, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిని ఘనంగా సన్మానించిన పబ్లిక్ హెల్త్ నర్సులు

విశాలాంధ్ర:-కడప: కడప వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయంలోని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బి. రామగిడ్డయ్యను మరియు ఆర్డి ఆఫీసు సిబ్బంది డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ మరియు సీనియర్ అసిస్టెంట్ వనిష లను పబ్లిక్ హెల్త్ నర్సులు (పిహెచ్ఎన్(ఎన్టీ) లు శాలువా కప్పి, పూల బుకే తో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పదోన్నతి పొందిన పబ్లిక్ హెల్త్ నర్సులు(పిహెచ్ఎన్(ఎన్టీ) పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మార్కెట్ వ్యాపారస్తుల వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూరగాయల నూతన మార్కెట్ ను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి మార్కెట్ వ్యాపారస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. శివాలయం సెంటర్ లో మార్కెట్ పూర్తి అయితే అందరికీ అందుబాటులో ఉంటుందని, వ్యాపారస్తులకు కూడా వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మార్కెట్ వ్యాపారస్తులు షబ్బీర్, ఎన్ఆర్ జాఫర్, ఖలందర్, అల్లా బకష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కు మార్కెట్ వ్యాపారస్తుల వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో 1983వ శివాలయం సెంటర్ నందు మున్సిపల్ మార్కెట్ ను నిర్మించడం జరిగిందని, ప్రజల అవసరాల కొరకు మార్కెట్ ఆధునిక%శీ%గా నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.51 కోట్ల నిధులు మంజూరు చేసి మార్కెట్ పనులు ప్రారంభించడం అయిందని ప్రస్తుతం ఆ పనులు నిలిచిపోవడం జరిగిందని, తిరిగి మార్కెట్ పనులు ప్రారంభించాలని మార్కెట్ వ్యాపారస్తులు మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జునకు వినతిపత్రం సమర్పించారు. దాదాపు 20 కోట్ల పైన పనులు జరిగిన తర్వాత మార్కెట్ నిర్మాణం ఆగిపోయేందని అన్నారు. అందువల్ల తాత్కాలిక మార్కెట్లో వ్యాపారం చేసుకొనే వ్యాపారస్థులకు ఇబ్బంది కలుగుతుందని, ఈ మార్కెట్ లో నిర్మాణం వల్ల ఇతర ప్రాంతాల వారికి చాల సౌకర్యంగా వుంటుందని కావున ఈ విషయాన్ని పరిశీలించి మార్కెట్ పనులు ప్రారంభించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపారస్తులు జే.షబ్బీర్, జాఫర్, చంద్ర, మున్న, ఖలందర్, అల్లబకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బిసి సంఘం రాష్ట్ర సెక్రటరీ మల్లికా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: జనసేన నాయకురాలు, జాతీయ బిసి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మల్లికా జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక అమ్మచెరువు మిట్ట వెలుగు పాఠశాలలో బాలలూ, వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత మాట్లాడుతూ "ప్రజాసేవే ధ్యేయంగా మల్లికా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల్లో ప్రభావాన్ని కలిగించింది" అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మల్లికా సేవాభావాన్ని ప్రశంసిస్తూ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్, సుధాకర్, సిద్దయ్య, సుబ్బరాజు, మల్లికా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బి.సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు ఎన్నో అవకాశాలు, ఎన్నో ఎంపికల మధ్య అయోమయానికి లోనవుతున్నారని, ఒకప్పుడు ఇంటి పెద్దలు చెప్పినదానిని అనుసరించి చదువు పూర్తి చేసి ఉద్యోగం పొందేవారు. కానీ నేటి పోటీ ప్రపంచంలో, మన ఆసక్తులు, నైపుణ్యాలు, మార్కెట్ అవసరాలు ఇవన్నీ పరిగణనలోకి తీసుకొని కెరియర్ ఎంపిక చేసుకోవాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మపరిశీలన, వ్యక్తి యొక్క ఆసక్తులు, బలాలు, స్వభావం గుర్తించడం, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రంగాలు, ఉద్యోగాలు, వాటి అవసరాలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కెరియర్ గైడెన్స్ కార్యక్రమం ద్వారా సరైన రంగం ఎంచుకునే అవకాశం టెన్షన్, ఒత్తిడి తగ్గడం స్వీయ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగడం వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని వివరించారు. అనంతరం స్పీకర్ బి.సుబ్రహ్మణ్యంను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లెనిన్ కార్మిక వర్గానికి స్ఫూర్తి

విశాలాంధ్ర-రాయచోటి: కార్మికుల శ్రమ దోపిడీ నుండి విముక్తి కలిగించి పెట్టుబడి దారుల రాజ్యాన్ని కూల్చి ఫస్ట్ సోషలిస్ట్ రాజ్య నిర్మాత లెనిన్ కార్మిక వర్గానికి స్ఫూర్తి అని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో లెనిన్ 155వ జయంతి సందర్భంగా అంగన్వాడీలు, మున్సిపల్, ఇతర కార్మికులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాలి అర్పించారు. అనంతరం వారు లెనిన్ను స్మరించుకున్నారు. ఐక్య సంఘటన నిర్మాణంలో ఎత్తుగడలే కీలకం అని కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం మధ్య ఐక్య సంఘటనను లెనిన్ ప్రతిపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ, కోశాధికారి సి.రాంబాబు అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు వి.సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా ఏఐఎస్ఎ ప్రాంతీయ కార్యాలయంలో ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో లెనిన్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా ఆయనకు నివాళులు అర్పించారు. కామ్రేడ్ లెనిన్ 1870 ఏప్రిల్ 22న రష్యాలోని మాస్కోలో రైతు కుటుంబంలో జన్మించారని, విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై యూనివర్సిటీలో లా చదువుతుండగానే లెనిన్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆయనను యూనివర్సిటీ నుండి డిస్మిస్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసా విద్యార్థి సంఘ నాయకులు అరవింద్, వెంకటరమణ, రమేష్, ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సర్చ్:డిఎస్పీ

విశాలాంధ్ర- మదనపల్లె: నేరాల నియంత్రణకు కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ మహేంద్ర తెలిపారు. మంగళవారం తెల్లవారుజాము 5 గంటలకే మదనపల్లె పట్టణంలోని శివాజీ నగర్ ప్రాంతంలో డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ, టూ టౌన్ సిఐ రామచంద్ర, బి.కొత్తకోట సీఐ జీవన్ బాబు, సబ్ డివిజన్ పరిధిలోని 8 మంది ఎస్ఐ లు, 88 మంది పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీలతో దాదాపు రెండు గంటల పాటు శివాజీ నగర్ ప్రాంతంలోని అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేశారు. రికార్డులు సక్రమంగా లేని 22 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వేసవి సెలవుల సందర్భంగా ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు నగదును ఉంచి బయట ఊర్లకు వెళ్లవద్దని తెలిపారు. ఏదైనా బ్యాంకు లాకరులో భద్రపరుచుకోవాలని, మహిళలు ఒంటరిగా వాకింగ్ వెళ్లకూడదని సూచించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కార్మిక వర్గ శ్వాస కామ్రేడ్ లెనిన్

విశాలాంధ్ర-మదనపల్లె: రష్యన్ విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్, కార్మిక వర్గానికి శ్వాస వంటి వారని ఆయన జయంతిలో విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక బాస్ కార్యాలయంలో కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వీసీకే నేత శివప్రసాద్, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప మాట్లాడుతూ మార్క్స్, ఎంగెల్స్ రచించిన అనేక గ్రంథాలను చదవడంతో పాటు 'కమ్యూనిస్టు ప్రణాళిక' రష్యా భాషలోకి అనువదించారన్నారు ఈకార్యక్రమంలో బాస్ రాష్ట్ర కోశాధికారి నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, బ్యాంక్ రెడ్డెన్న, ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప, వీసీకే పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బురుజు రెడ్డిప్రసాద్ లతోపాటు స్థానిక బాస్ నాయకులు సింగన్న, ఆర్. నారాయణ, దేగాని రమణ, జీ.వి. రమణ, రెడ్డిశేఖర్, ఈశ్వర్, బైనేని సురేష్, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణంపై విద్యార్థినీలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర -కలికిరి: స్థానిక మండల కేంద్రంలో మంగళ వారం మదనపల్లి రోడ్డు ప్రక్కన జేఎన్టీయూఏ కళాశాల దగ్గరున్న ఎస్ డబ్ల్యూ ఆర్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ అంజలీదేవి ఆధ్వర్యంలో ధారి త్రి దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీలకు పర్యావరణం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ అంజలీదేవి మాట్లాడుతూ ఎస్. డబ్ల్యూ. ఆర్. ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల నందు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవాన్ని ఏప్రిల్ 22 నిర్వహించబడు తుందన్నారు, ఈ రోజును 1970లో అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్ మరియు పర్యావరణ కార్యకర్త డెనిస్ హేస్ ప్రారంభించారు నీ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం మరియు చర్య తీసుకోవడానికి వారిని ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం. మన్నారు, పర్యావరణ సమస్యలపై పోరాడటానికి మరియు మన గ్రహాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ థీమ్ పిలుపునిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. అంజలి దేవి విద్యార్థులకు అవగాహనా కల్పించారు. తదుపరి ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ డాక్టర్ ఎస్ గులాబ్ జాన్ వి మాధవి కె స్వర్ణలత లికిత జి మాధవి పి షాజీరా వి కీర్తి విద్యార్థినిలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ దెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారా పొసందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓబులవారిపల్లి మండలం అమృతవారిపల్లి గ్రామానికి చెందిన అమృత కృష్ణవేణమ్మ కు 48.786 రూపాయల చెక్ ను,అయలరా చపల్లి గ్రామానికి చెందిన మల్లు రమణా రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం 2.06,547 రూపాయల చెక్ ను, పెనగలూరు మండలం చక్రంపేట గ్రామానికి చెందిన లేబాకు సాయికుమార్ రెడ్డికి 1,65,243 రూపాయలు చెక్‌లను తీసుకుని భాధితుల నివాసాలకు వెళ్లి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్ నర్సుల పదోన్నతుల కౌన్సిలింగ్ ప్రశాంతం

- రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్య



విశాలాంధ్ర-కడప: కడప వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పబ్లిక్ హెల్త్ నర్సుల(పిహెచ్ ఎన్)ఎఫ్టీ పదోన్నతుల కౌన్సిలింగ్ ప్రశాంతంగా ముగిసింది.జోన్-4 పరిధిలోని మొత్తం 22మంది ఎంపిహెచ్ ఎస్ (ఫీమేల్) నుంచి 17 మంది పబ్లిక్ హెల్త్ నర్సులుగా (ఎఫ్టీ) పదోన్నతి పొందారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బి. రామ గుడ్డయ్య తెలిపారు. ఈ కౌన్సెలింగ్ రీజనల్ పరిధిలోని అన్నమయ్య, కడప, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు, చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్, వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ బత్తినయ్య, వనిష పాల్గొన్నారు.

ఐటీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-వల్లూరు: విద్యార్థులకు ఐటీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వల్లూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు అన్నారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు వృత్తి విద్య కోర్సులో ఇంటర్న్ షిప్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఒకేషనల్ ఐటీ కోర్స్ ట్రైనర్ ఎన్.శోభనావారి ఆధ్వర్యంలో కడపలో గల గ్లోబల్ కాలేజ్, వల్లూరు మండలంలోని దుగ్గాయపల్లి సచివాలయంలో 13మంది ఒకేషనల్ ఐటీ విద్యార్థులు శిక్షణ పొందారు.

"మేడే" రోజున ర్యాలీ: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే రోజున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పైన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రైల్వే గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష కార్యదర్శులు కేసి.బాదుల్లా ఎస్ మహబూబ్ బాషాలు తెలిపారు. మంగళవారం రైల్వే స్టేషన్ ఆవరణలో యూనియన్ కార్యాలయంలో మేడేకి సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని రక్తంచిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయని కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు, సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత మన ముందు ఉన్నదన్నారు.శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మిక వర్గం 139వ మేడేను జరుపుకొంటోందని కార్మికవర్గహక్కుల పరిరక్షణ కోసం కర్తవ్యదీనంగా నూతన హక్కుల సాధనవ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోందని ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించివేస్తుండడం కార్మికులను కలవరపరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయని 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధానం అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని పోరు దారుల్లోకి మళ్లిస్తున్నాయని కరోనా కాలంలో కడగండ్ల పాలైన కార్మికవర్గం నేడు ఉక్రెయిన్‌పై రష్యా దాడి సాకుతో మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్ చిన్న ఓబులేసు శ్రీను నాగేంద్ర సూరి సుబ్బారామ్ రంగనాయకులు మల్లి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-వల్లూరు: వల్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల కొరకు మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్ ఎస్ఏ ఏపీసి నిత్యానంద రాజు, ఎంఈఓ లిల్లమ్మ ఆధ్వర్యంలో మండలంలోని ఆదర్శ పాఠశాల, వల్లూరు ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్క చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందాలని సూచించారు. ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

జీవోలు జారీ చేయండి

- మార్చి నెల బ్యాలెన్స్ వేతనం తక్షణమే ఇవ్వాలి
- ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలకు ప్రకటించిన వాటికి జీవోలు జారీ చేయాలని, మార్చి నెల బ్యాలెన్స్ వేతనం 7200 రూపాయలు తక్షణం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సి. అమ్ములు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పిచ్చినేని. సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మంగళవారం కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా రాజ్యసభలో ఆశాలను ఉద్యోగులుగా గుర్తిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని, వేతనాలు పెంచుతామని ప్రకటించిన వాటికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మహిళా దినోత్సవం రోజు అసెంబ్లీలో ఆశాలకు గ్రాడ్యుటీ ,వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంపు ప్రకటించడం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు జీవోలు జారీ చేయలేదని తక్షణం జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఆశాడే మంగళవారం మినహాయించి మిగిలిన మంగళవారాలు, ఆదివారాలు తోపాటు సాధారణ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవి ఎండ తీవ్రంగా ఉన్నందున గర్భవతులు బాలింతలు నవజాత శిశువుల కు సంబంధించి అత్యవసరమైన వైద్య సేవలు తప్ప మిగిలిన ఆశాలు నిర్వహిస్తున్న పనులకు పనిగంటలు తగ్గించి ఉదయం పూట మాత్రమే విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు లెప్రసీ మొత్తం విడుదల అయినప్పటికీ ఇంతవరకు జిల్లాలో లెప్రసీ మొత్తం ఆశాలకు చెల్లించలేదని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పార్వతి, రేణుక, రాజేశ్వరి, హుస్సేని, ప్రియదర్శిని, నిర్మల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్

విశాలాంధ్ర-బద్వేల్: కడపలో ఏప్రిల్ 26, 27, 28, తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని బద్వేల్ పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు జీవో నెంబర్ 77 పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ప్రతి విద్యార్థికి తల్లికి వందనం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యారంగంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 3580 కోట్ల బకాయిలు విడుదల చేయలేదని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చినటువంటి హామీలు మరిచిపోయి గాలికి వదిలేసారని పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ రాజకీయ శిక్షణ తరగతులు విద్యార్థులను రాజకీయంగా సైద్ధాంతికంగా ఎదగడానికి రాష్ట్రంలో పేరుగాంచిన ప్రొఫెసర్ల చేత శిక్షణ తరగతులు బోధించబడుతుందని తెలిపారు ఈ శిక్షణ తరగతులలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు వేదిక కానున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, చరణ్, శివప్రసాద్, తరుణ్, నరేంద్ర, శీను పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్ పేర్కొన్నారు. మంగళవారం కాగితాల పెంటలోని పార్టీ జోనల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధిలో పరుగు పెట్టిందని పేర్కొన్నారు. నగరంలో బుగ్గ వంక పై బ్రిడ్జిల నిర్మాణం, రిమ్స్ ఆసుపత్రి, వైవి యూనివర్సిటీ, ఇందిరమ్మ ఇల్లులు నిర్మించి ఇచ్చారని చెప్పారు. ఇంతటి ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో 50డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాపై నమ్మకంతో నియమించిన పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల, ఏఐసీసీ కార్యవర్గానికి, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు వైయస్ షర్మిల తనకు అదనపు బాధ్యతలు అప్పగించారని, అది జోన్ ఇన్చార్జి పదవి అన్నారు. తన జోన్‌లో 17 డివిజన్లో వస్తాయని చెప్పారు. వీరందరినీ కార్పొరేటర్లుగా గెలిపించుకుని వైఎస్ షర్మిలకు గిఫ్టుగా అందజేస్తానని పేర్కొన్నారు. వైసిపి వక్ఫ్‌కు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లిందని, రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిందని, ద్వంద వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఓటు ద్వారా వైసిపి, టిడిపి కూటమికి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి ని చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.వి. రఫిక్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గఫార్, సిరాజుద్దీన్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శీలం గంగయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎస్.ఎం.డి సిద్దిక్ పాల్గొన్నారు.

ఏఐటీయూసి కరపత్రాల ఆవిష్కరణ

- జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి
- జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-రాయచోటి: మే 10, 11వ తేదీల్లో రెండు రోజులు మదనపల్లిలో ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్ తెలిపారు, మంగళవారం రాయచోటి స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఏమో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం వ్వాలని ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికులకు చట్టబద్ధత కల్పించాలని.మున్సిపల్ కార్మికులందరికీ ఒకటే వేతనం ఇవ్వాలన్నారు.ప్రతిపక్షంలో ఇచ్చినటువంటి హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల వెంకటరమణ, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.